సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
సోమవారం, ఆగస్టు 12, 2024
డిజిటల్



తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణకు మోనార్క్ ట్రాక్టర్స్ సంస్థ ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లోని తమ పరిశోధన-అభివృద్ధి సంస్థను విస్తరించే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సంస్థ ప్రతినిధులు చర్చించారు. తెలంగాణకు పెట్టుబడుల సాధనే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మోనార్క్ ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులు కలిశారు. అనంతరం సంస్థ ప్రతినిధులు హైదరాబాద్‌లో తమ ఆర్ అండ్ డీ సంస్థకు అనుబంధంగా స్వయంప్రతిపత్తి ట్రాక్టర్ టెస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. హైటెక్, పర్యావరణ అనుకూల కంపెనీలను ఆకర్షించడంపై తాము దృష్టిసారించామన్నారు. మోనార్క్ ట్రాక్టర్స్‌ను తెలంగాణకు ఆహ్వానిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వయంప్రతిపత్తి, ఎలక్ట్రిక్ వాహనాల సాంకేతికతలో తెలంగాణను అగ్రగామిగా నిలిపామన్నారు. ఆ విజన్‌లో మోనార్క్ ట్రాక్టర్స్ భాగమై రాష్ట్రంలో తమ ఉనికిని విస్తరించుకోవాలని తాము ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో తమ కార్యకలాపాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఇతర అధికారులను కలవడం ఎంతో సంతోషం కలిగించిదని మోనార్క్ ట్రాక్టర్స్ సీఈఓ ప్రవీణ్ పెన్మెత్స వెల్లడించారు.

# హైదరాబాద్‌లో
# మోనార్క్ ట్రాక్టర్స్

- కంపెనీ విస్తరణకు ప్రణాళిక
- టెస్టింగ్ సదుపాయం ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థ
- ఉత్పత్తి పెంపుతో మరిన్ని ఉద్యోగాల కల్పనకు అవకాశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి కంపెనీ ప్రతినిధులు లేఖ



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

# వ్యూస్ కోసం.. తెగబడిన యూట్యూబర్

- ఏకంగా జాతీయ పక్షి వంటకం చేసినట్లు వీడియో..
- అదుపులోకి తీసుకున్న అటవీశాఖ అధికారులు
- రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో కలకలం



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** వ్యూస్ కోసం ఓ యూట్యూబర్ ఏకంగా జాతీయ పక్షి నెమలి వంటకాన్ని చేసినట్లు ఓ వీడియోలు అప్లోడ్ చేశాడు. ఆ వీడియో కాస్త వైరల్ గా మారడంతో సదరు యూట్యూబర్ ను అధికారులు అదుపులోకి తీసుకొని చట్టపరంగా చర్యలకు సిద్ధం కావడం జిల్లాలో కలకలం రేపింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన కోడం ప్రణయ్ కుమార్ యూట్యూబ్ అనేక వీడియోలు చేస్తుంటాడు. ఏకంగా శాస్త్రీయ పద్ధతిలో జాతీయ పక్షి నెమలి మాంసాన్ని ఎలా వండాలి అనే ఓ వీడియో చేసి యూట్యూబ్లో వదిలాడు. వీడియో వీడియో కాస్త వైరల్ గా మారడంతో స్పందించిన అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. విచిత్రం ఏమిటంటే వన్య ప్రాణులైన అడవి పంది, ఉడుము ఇలా అనేక వీడియోలు కూడా యూట్యూబ్లో అప్లోడ్ చేసినట్లు సమాచారం. అటవీ శాఖ అధికారుల అదుపులో ఉన్న ప్రణయ్ తాను వండేంది కోడి మాంసమేనని వ్యూస్ పెంచుకునేందుకు అలా చేశానని చెప్పడం కోస మెరుపు. యూట్యూబ్ కోడం ప్రణయ్ పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు తెలిపారు.



## నిత్యవసర సరుకులు పంపిణీ

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పోపా ఆధ్వర్యంలో సిరిసిల్లలో నిరుపేద నేత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఆదివారం పోపా రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని 104 మంది నిరుపేద చేనేత కుటుంబాలకు నిత్యవసరం అందించారు. ఈ సందర్భంగా పోపా సీనియర్ సభ్యులు గాజుల ప్రతాప్ మాట్లాడుతూ సమస్యలు వచ్చినప్పుడు అధైర్య పడొద్దని ధైర్యంగా నిలబడాలని కోరారు. బాధ్యతగా సాటి కుటుంబాలను ఆదుకునేందుకు పోపా సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో దూస రఘుపతి, మచ్చ ఆనందం, వాసాల హరిప్రసాద్, ఆడెపు వేణు, కనుకుంట్ల తిరుమల, బొల్లి భగవాన్, చక్రపాణి, శ్రీనివాస్, తిరుపతి, గోపి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవమ్మ బస్తీలో అన్నదానం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీలో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన ఒడిబియ్యంతో ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిఆర్ఎస్ నాయకులు జై హింద్ అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మహేందర్ గౌడ్, రాములు, కిట్టు, సత్యరాజ్, మైలారం రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలాలలోని ఢిల్లీలో స్వతంత్ర దినోత్సవ వేడుకలకు రైతులకు ఆహ్వానించారు. పోతంగల్ మండలంలోని హంగర్గ ఫారం గ్రామానికి చెందిన రైతు మండవ దిలీప్ కుమార్,హెగ్డోలి గ్రామానికి చెందిన అర్జున్ రావు తమ దంపతులతో 13న ఢిల్లీకి తీసుకెళ్తున్నారని తెలిపారు. ఢిల్లీలో జరగబోయే స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో సతి సమేతంగా పాల్గొంటున్నామని తెలంగాణ ప్రభ దినపత్రిక విలేకర్ తో తెలిపారు. ఉమ్మడి మండలాల నుండి ఢిల్లీ స్వతంత్ర వేడుకలకు ఎంపిక చేయడం పట్ల ఆయా గ్రామాల రైతులు వర్షం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు.

## తల్లంపాడులో ఉచిత వైద్యశిబిరం

### ప్రారంభించిన తుంబూరు దయాకర్‌రెడ్డి

**తెలంగాణ ప్రభ (ఖమ్మం రూరల్) :** తల్లంపాడు కాంగ్రెస్ గ్రామ కమిటీ, బిగ్ టీవీ, శ్రీ రక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీ రక్ష హాస్పిటల్ వైద్యబృందం స్థానికులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



దయాకర్ రెడ్డి మాట్లాడుతూసీజనల్ వ్యాధుల కాలం కావడంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వైద్యశాఖ అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సమీప ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుమ్మరి అంబేద్కర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద తండా లో టెంపుల్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాదచారులు సేద తీరేందుకు బల్లాలను ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామ సహాయం నరేష్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి సీఐ సంజీవ్‌కి కాంగ్రెస్ శుభాకాంక్షలు

### పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ, ఇంటూరి ఆధ్వర్యంలో కలిసిన నాయకులు

**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** కూసుమంచి మండల సీఐ. టి.సంజీవ్ గా బాధ్యతలు స్వీకరించిన టి.సంజీవ్ శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, ఇంటూరి పుల్లయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సీఐ టి సంజీవ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామం మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి, వెంకన్న, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్. అంబాల లక్ష్మీనారాయణ, శ్రీ సీతారామస్వామి టెంపుల్ చైర్మన్ ముద్రబోయిన సత్యనారాయణ, జీళ్ళచేర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల లింగయ్య, మొక్క ఉపేందర్, మద్దెల ఉపేందర్, అయిత గాని రాంగోపాల్, ఇంటూరి. ఉపేందర్, మొక్క రాము, గాదె ఉపేందర్, ఇంటూరి సుధీర్ జగదీష్, మధు, అంబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






- కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల హెడ్ మాస్టర్లు , ప్రిన్సిపాల్స్‌తో సమీక్షా సమావేశం

**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ బడులకు నడచి వచ్చే విద్యార్థులకు తమ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు కొనిస్తామని మంత్రి తెలిపారు. విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా చూడాలని ఆయన అన్నారు. అవసరమైన పాఠశాలల్లో ఆర్ ఓ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఆరు వందలాది కోట్ల రూపాయలు కేటాయించామని ఆయన చెప్పారు.

# ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం

### సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి

**పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జెండాల ఆవిష్కరణ**



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో సుభాష్ నగర్ నుంచి మొదలై గణేష్ నగర్ లో పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ మ్యాన ప్రసాద్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

### హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీ లోని భౌరంపేట బంగారు మైసమ్మ బోనాల వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సర్గారి రంగారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సత్తిరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భీం రెడ్డి, యాదయ్య గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ నాగరాజును కలిసిన కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** కూసుమంచి మండల పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ.గా బాధ్యతలు స్వీకరించిన నాగరాజును శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, ఇంటూరి పుల్లయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్.ఐ నాగరాజును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్. అంబాల లక్ష్మీనారాయణ, శ్రీ సీతారామస్వామి టెంపుల్ చైర్మన్ ముద్రబోయిన సత్యనారాయణ,జీళ్ళచెర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల లింగయ్య, మొక్క ఉపేందర్, మద్దెల ఉపేందర్, అయితగాని రాంగోపాల్, ఇంటూరి. ఉపేందర్, మొక్క రాము, గాదె ఉపేందర్, ఇంటూరి సుధీర్ జగదీష్, మధు, అంబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల కార్యవర్గానికి ఎమ్మార్పీఎస్ సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కే.పోచిరాం ఆధ్వర్యంలో జర్నలిస్టుల కార్యవర్గానికి ఘనంగా పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. డైరీతో పాటు పెన్నును బహుకరించారు. ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్నటువంటి వార్తలన్నిటిని సేకరించి పత్రిక రూపంలో ప్రభుత్వానికి చేరవేసే వ్యక్తులు జర్నలిస్టులని గుర్తు చేశారు. వారిని ఎప్పటికీ మర్చిపోలేమని సన్మాన సభలో తెలిపారు.

ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల కల వర్గీకరణ నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వర్గీకరణ కాటానికి జర్నలిస్టుల పాత్ర ఎంతగానో ఉందని గుర్తు చేశారు. వారికి ఈ సన్మాన సభ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి కన్నం దావులయ్య, మాజీ సర్పంచ్ ఆనంద్, ప్రధానోపాధ్యాయులు నాగయ్య, మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు డ్రైవర్ సాయిలు, అధ్యక్షులు గంగాధర్, సోంపూర్ అధ్యక్షులు సాయినాథ్, సభ్యులు రాజేష్, జలయ్య, గంగారాం, శ్రీను, నర్సింలు, సంజీవ్, రాజేందర్, భూమేష్,ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబికా నగర్‌లో కంటి వైద్య శిబిరం

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** సిరిసిల్ల పట్టణం లోని అంబిక నగర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం అంబికా నగర్ కు చెందిన వేముల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో శ్రీ వర్ష కంటి వైద్యశాల వైద్య నిపుణులు సేవలు అందించారు. స్థానిక ప్రజలు వైద్యశా సేవలను వినియోగించుకు న్నారు. కార్యక్రమంలో వేముల సురేష్, అనిల్ వర్ష కంటి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ సురసుర రాధాకృష్ణకు నల్ల వజ్రం 2024 పురస్కారం



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించిన సిరిసిల్ల పట్టణానికి చెందిన డాక్టర్ సురసుర రాధాకృష్ణకు నల్ల వజ్రం 2024 పురస్కారం వరించింది. శనివారం రాత్రి తార ఆర్ట్స్ అకాడమీ గోదావరిఖని రామగుండంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేశారు. వైద్య సేవలను గ్రామీణ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా నిరుపేదలకు 10 రూపాయల ఫీజుతో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సుర సుర రాధాకృష్ణ సేవలను గుర్తించి నిర్వాహకులు పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, అడిషనల్ డీసీపీ రాజు, ఏసీపి ప్రతాప్, మిమిక్రీ కళాకారులు శివారెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకురాలు సంధ్యారాణి, తార ఆర్ట్స్ అధినేత సంకె రమేష్, తదితరులు పాల్గొన్నారు. సుర సుర రాధాకృష్ణకు నల్ల వజ్రం పురస్కారం రావడం పట్ల సిరిసిల్ల లోని పలువురు వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.



## నసురుల్లాబాదులో మాల మహానాడు నాయకుల ధర్నా

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆగస్టు నెల 1న సుప్రీంకోర్టు ధర్మసనం ఇచ్చిన ఎస్సీ వర్గీకరణని తీర్పును వ్యతిరేకిస్తూ మాలమహానాడు




నాయకులు నిరసన తెలుపుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మాలమహానాడు కార్యదర్శి న్యాయవాది నిరడి ఈశ్వర్ ధర్నాలో పాల్గొన్నారు. అయన ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ.. వర్గీకరణ ఆర్టికల్ 341 కి రాజ్యాంగం వ్యతిరేకంగా జరిగిందని మండి పడ్డారు. దళితులని అన్ని రకాలుగా విభజించి రాజకీయంగా ఆర్థికంగా ఏదగనివ్వకుండా మాల మహానాడు నాయకులకు అడ్డుకోవడం కోసమే తీర్పును సుప్రీంకోర్టు ఇచ్చిందని అయన ఎద్దేవా చేశారు. అడ్డుకోవడానికి రాష్ట్ర వ్యాప్త ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ రివ్యూ పిటిషన్ ధఖాలు చేయడం జరిగిందన్నారు. బీజేపీ పార్టీ న్యాయ వాదులతో కుమ్మక్కై తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పటికే ఈ తీర్పును బీజేపీతో సహా అన్ని పార్టీల ఎంపీలు, ఎంఎల్ఏలతో వ్యతిరేకిస్తూ తీర్పును సవాల్ చేయడం జరిగిందని అయన పేర్కొన్నారు. దీనిని నిరసిస్తూ ఈ నెల 21న భారత్ బంద్ కి పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు మైసయ్య , నర్సింలు, శ్రీనివాస్, భూమయ్య , పాండురంగ వివిధ గ్రామాల మహాల మహానాడు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ 26 గేట్లలో 16 గేట్లు మూసిన వేత

**తెలంగాణ ప్రభ, నాగార్జునసాగర్ :** నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. శ్రీశైలం, సుంకేశుల నుంచి స్థిరంగా ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది. దీంతో సాగర్ గేట్లను 26 గేట్లలో 16 గేట్లు మూసి వేశారు ప్రాజెక్ట్ అధికారులు. 10 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 1,17,7395 క్యూసెక్కులుగా ఉంది. ఔట్ ఫ్లో 1,17,7395 క్యూసెక్కులు. కాగా, ప్రస్తుత నీటిమట్టం : 587.30 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుత నీటి నిలువ సామర్థ్యం : 305 టీఎంసీలు కాగా.. పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం : 312.5050 టీఎంసీలుగా కొనసాగుతున్నది. ప్రాజెక్టులో జలకళ సంతరించుకోవడంతో పర్యాటకుల రద్దీ కొనసాగుతున్నది. సాగర్ అందాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

